తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
సోమవారం
05 ఫిబ్రవరి 2024
సంపుటి: 01
సంచిక: 247
పేజీలు: 8
వెల రూ.5.00
Epaper: www.tharangalu.com
Published From:Hyderabad, Circulated to: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,Sangareddy,Warangal,Kurnool,Kadapa, Amaravathi,Krishna

# హాట్‌హాట్‌గా మారుతున్న ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ సీటు

- కాంగ్రెస్‌లో ఎంపి సీటు కోసం సునామీ
- సీటు వచ్చేదెవరికి,అధిష్టానం ఎటు వైపు మొగ్గు




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం లోక్ సభ సీటు కాంగ్రెస్‌లో సునామీ సృష్టించే అవకాశం కనిపిస్తోంది. అగ్రనేతలంతా ఖమ్మం ఎంపీ సీటు బంధవులకు ఇప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి ప్రెస్ మీట్ పెట్టి ఇక్కడి నుంచి సోనియా గాంధీ పోటీ చేస్తారని లేకుంటే, తానే బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. ఇదే సీటు కోసం కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి, మరో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌లు కూడా పోటీలో ఉన్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే.. ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి బరిలో ఉంటారనే వార్తలు కూడా వస్తున్నాయి.తాజాగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి నందిని రేసులోకి వచ్చారు. ఖమ్మం పార్లమెంట్ సీట్ కోసం దరఖాస్తు సమర్పించారు. తన మద్దతుదారులతో కలిసి అట్టహాసంగా గాంధీ భవన్‌కు వచ్చి స్వయంగా దరఖాస్తు చేశారు. ఇప్పటికే ఆమె మద్దతుదారులు ఒకసారి దరఖాస్తు సమర్పించారు. 500 కార్ల కాన్వాయ్ తో ఖమ్మం నుంచి ఆమె భారీ ర్యాలీగా తరలివచ్చారు.ఖమ్మం లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. సోనియా, ప్రియాంక పోటీకి దిగినా.. లేక హైకమాండ్ ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పని చేస్తామని తెలిపారు.మల్లు భట్టి విక్రమార్క హైకమాండ్ వద్ద కూడా తన భార్యకు టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎవరి పేరునూ సిఫారసు చేయడం లేదని.. సోనియా గాంధీని మాత్రం పోటీ చేయాలని కోరుతున్నారని అంటున్నారు.కాంగ్రెస్ హైకమాండ్ ఎవరికి సీటిస్తే వారిని గెలిపిస్తామని చెబుతున్నారు. మొత్తంగా ఖమ్మం ఎంపీ సీటు హాట్ ఫేవరేట్‌గా మారింది. ఎవరికి కేటాయించినా మరికొంత మంది అసంతృప్తికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి.

## మేడారంలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో : వైరా :** తెలంగాణ కుంభమేళా అని పిలవబడే సమ్మక్క సారక్క జాతర ఎంతో విశిష్టత కలిగిన జాతరను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దర్శించుకున్నారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున చేరుకొని గిరిజన దేవతలు సమ్మక్క సారక్కలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం మేడారంలో సమ్మక్క సారక్కలను వైరా నియోజకవర్గ నాయకులతో కలసి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రజా వేతిక విధానాలు అవలంబించి ప్రజా ఖజానా ఖాళీ చేసి అప్పుల కుప్పగా మార్చిన విషయం తెలిసిందే ఈ రాష్ట్రాన్ని మంచిగా అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి తెలంగాణ రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యేలకు మార్గదర్శిగా వుండి నడిపించాలని ఈ రోజు ఆతల్లి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నర్సక్కపల్లిలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్







**తరంగాలు /నడికూడ:** నర్సక్కపల్లి గ్రామంలో సంక్రాంతి సందర్భంగా ఎన్ కె పి స్ట్రైకర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి పరకాల ఎస్సై రవీందర్ నడికుడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, నర్సక్కపల్లి ఎంపీటీసీ బుర్ర దీప దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఎంపీటీసీ మల్లారెడ్డి, డాక్టర్ రాజు నడికుడ మండల కోశాధికారి, నర్సక్కపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, వార్డు మెంబరు శ్రీధర్ రెడ్డి, వ్యాంసాని వెంకటేశ్వర్లు, బిక్షపతి, మంద నాగరాజు, మచ్చ సుమన్ చంద్రమౌళి, బుర్ర సురేందర్, విజేందర్ పాల్గొనడం జరిగింది. ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు దర్శనాల వెంకటేశ్వర్లు ఆవుల శ్రీకాంత్, శ్యామ్, ఆవుల ఓంకార్, కిన్నెర రాకేష్ నిర్వహించారు. ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 20116/- మరియు ట్రోఫీ పొందిన పరకాల జట్టు ఈగల్ వారియర్స్ కీ మరియు ద్వితీయ బహుమతి పొందిన నర్సక్కపల్లె విరాట్11 జట్టు కి 10116/- మరియు ట్రోఫీని పరకాల ఎస్సై రవీందర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.

## సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి



- సేవాలాల్ సేన జయంతి వేడుకల కరపత్ర ఆవిష్కరణ చేసిన
- సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్

**తరంగాలు/మహబూబాబాద్/:** ఆదివారం మానుకోట జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయం నందు సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధారవత్ మోతిలాల్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలను సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా మానుకోట జిల్లా లోని 18 మండల కేంద్రాలలో సేవాలాల్ సేన మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ,ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని, మరియు నియోజకవర్గానికి 20 లక్షల రూపాయల చొప్పున 10 కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని అన్నారు. జయంతి వేడుకలలో ప్రతి ఒక్క బంజారా బిడ్డ పాల్గొనాలని, అలాగే హర్ ఘర్ లగాడో భోగ్ అంటే ప్రతి బంజారా బిడ్డ ఇంటి ముందు సేవాలాల్ మహారాజ్ ని స్మరిస్తూ భోగ్ నిర్వహించాలని అన్నారు. ఫిబ్రవరి 15 రోజు సెలవు గనుక ఇవ్వకపోతే బంజారా ఉద్యోగస్తులందరూ సెలవు పెట్టుకోవాలని అన్నారు. జయంతి కరపత్రాల ఆవిష్కరణ చేసి రేపటి నుండి అన్ని మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు కరపత్రాలను ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని, లాంబడి సంప్రదాయాలను గౌరవించాలని, వెంటనే నిధులు విడుదల చేస్తూ జీవో జారీ చేయాలని అన్నారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాల నుండి జయంతి వేడుకలను ఘనంగా నిర్విహిస్తున్న సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహిళా సేన ప్రధాన కార్యదర్శి లకావత్ పద్మ బాయి, మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్య స్రవంతి మోహన్ నాయక్, జిల్లా ఉపద్యక్షురాలు బానోత్ పూజ బాయి, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్, ధర్మసోత్ నారాయణ్ సింగ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్, జిల్లా అధికార ప్రతినిది మాలోత్ సురేష్ నాయక్, జిల్లా కార్యదర్శి బానోత్ రెడ్యా నాయక్, పట్టణ అధ్యక్షులు బొడ దిలీప్ నాయక్, కార్మిక సేన జిల్లా కార్యదర్శి బాలాజీ నాయక్, మానుకోట కార్ యూనియన్ పట్టణ అధ్యక్షులు బానోత్ ప్రసాద్, పట్టణ కార్మిక సేన నాయకులు జర్పుల దేవేందర్ నాయక్, కేసముద్రం మండల అధ్యక్షులు బానోత్ నరేందర్ నాయక్, గూడూరు మండల అధ్యక్షులు అజ్మీరా కళ్యాణ్ నాయక్, ఇనుగుర్తి మండల అద్యక్షులు బాణోత్ నరేష్ నాయక్, డోర్నకల్ మండల అధ్యక్షులు భూక్య బాలు నాయక్, సీరోలు మండల అద్యక్షులు గుగులోత్ అఖిల్ నాయక్, కురవి మండల నాయకులు భూక్య నరేష్ నాయక్, చిన్నగూడూర్ మండల నాయకులు బాదవత్ సురేష్ నాయక్, బానోత్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాడె మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తరంగాలు ప్రతినిధి/చిల్పూరు:** చిల్పూరు మండలం చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపెల్లి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంకటయ్య పూర్తిగా దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం అంత్యక్రియలో పాల్గొని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాడేమోసారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

- వరంగల్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

03లో..

## యువ చైతన్య స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలు

- జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

03లో..

## రారండోయ్ వేడుక చూద్దాం!

- పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక
- ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం
- కల్లూరు నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు ముమ్మరం

4 లో



# ఫిబ్రవరి 16న ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి



**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం : ఫిబ్రవరి 16 2024 న కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ విప్లవ కుమార్ కార్మికులకు పిలుపునిచ్చారు.దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ విధానాలను అనుసరిస్తుందని దీనిని కార్మికులు ప్రజానీకం వ్యతిరేకించాలని అన్నారు కొద్ది రోజుల క్రితం పార్లమెంటులో హిట్ అండ్ రన్ చట్టాన్ని సవరించి రవాణా రంగ కార్మికులను రోడ్డున పడవేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. 2019 మోటార్ వెహికిల్ చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా కోశాధికారి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ఉపాధ్యక్షులు గయాజ్ పాష, యం వెంకట్ నాయుడు, సుధాకర్, పాష,పందు ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాష్ట్ర నాయకులు, అల్లం. బాలక కిషోర్ రెడ్డి.....**




**తరంగాలు /సంగెం:** గీసుకొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పనికల ఎల్లయ్య మరణించగా ఈరోజు అల్లం బాల కిషోర్ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీకీ చేసిన సేవలను గుర్తు చేసి వారి కుటుంబానికి 5000 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో అల్లం మర్రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్, మండల నాయకులు కొమ్ము. శ్రీకాంత్ మర్రి క్రాంతి మాదాసి.రాంబాబు గ్రామ అధ్యక్షులు రాజు కమలాకర్ రాజు పరమేష్ నర్సిరెడ్డి గాడిదల. బొందాలు సాంబయ్య మాల. స్వామి తదితరులు పాల్గొన్నారు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు...

## అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** అనుమతి లేకుండా మొరం తరలిస్తున్న టిప్పర్‌ను ఐనవోలు పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఐనవోలు మండలం వనమాల కనపర్తి గ్రామ శివారు కెనాల్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను స్వాదీనం చేసుకొని వాహన యజమాని శివరాత్రి శ్రీకాంత్, డ్రైవర్ లక్ష్మణ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ.. సమ్మేళనం..



**తరంగాలు/కేసముద్రం/:** కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్లో ఆదివారం 2005-06 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని అన్నారు. అనంతరం హెచ్‌ఎంతోపాటు ఆ బ్యాచ్ బోధించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వాణి, సూర్యప్రకాష్, బండి లక్ష్మణ్, బండారు మధు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బైరబోయిన అశోక్, గుండు శ్రీకాంత్, అల్వాల కుమార్, దాసరి కుమార్, చక్రధర్, గణేష్, మైబెల్లి, పెసర ఖాసీం, ఆరెందుల నరేష్, ఆకుతోట వెంకటేశ్వర్లు, రాసాల అశోక్, నాగెల్లి శ్రీనివాస్, మాసాడి సంతోష్, వేముల సుధాకర్, డొనికల రాజు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ సాధనే అంతిమ లక్ష్యం

- **మెపా.. మహబుబాబాద్ జిల్లా కమిటీ సమావేశం...**
- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథి..**



**తరంగాలు/కేసముద్రం/** ఆదివారం మహబుబాద్ జిల్లా కమిటీ సమావేశం, కేసముద్రం మండల కేంద్రంలోని మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ (ప్రొఫెషనల్స్ అసోసియేషన్) మండల కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు సింగాని మహేష్ ముదిరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా మెపా జెండా ఆవిష్కరణను విశిష్ట అతిథి నీలం దుర్గేష్ ముదిరాజ్ ఆవిష్కరించారు.అనంతరం రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు చేతుల మీదుగా పెద్దమ్మతల్లికి పూలమాలవేసి వేసి అలంకరించారు.ఈ కార్యక్రమానికి మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు రిజర్వేషన్ ఫలాలు అందక విద్యా ఉద్యోగ సాధికారతలో వెనుకబాటుకి గురి అవుతున్నారని ఈ వెనుకబడితనాన్ని పోగొట్టడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏ కి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది .అది వెంటనే అమలు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన నీలం దుర్గేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు విద్యా ఉద్యోగాలతో పాటు రాజకీయాలలో కూడా రాణించాలని అందుకు ముందు వరసలో ఉండి ప్రోత్సహించాలని దానికి నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.

అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు మెపా రాష్ట్ర కమిటీ సభ్యులు, మాసపత్రిక ఎడిటర్ కె వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముదిరాజులను వెంటనే ప్రభుత్వం లెక్కించి అందుకు అనుగుణమైన ఫలాలు అందించాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మెపా ఆధ్వర్యంలో అన్ని మండల కమిటీలను బలోపేతం చేస్తానని అన్ని మండల గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శుల సహకారం ఎల్లవేళలా ఉండాలని అన్నారు. కార్యక్రమ అనంతరం జిల్లా మెపా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిరుత వెంకటేశ్వర్లు, జెనీగల అనిల్, జిల్లా నాయకులు బుడిగబోయిన అశోక్, మంగి యాకయ్య, గుండ్రపల్లి శ్రీనివాస్, ఎరబోయిన మహేందర్, నెల్లికుదురు మండల అధ్యక్షులు తోట రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ చెన్నబోయిన శ్రీనాథ్ ముదిరాజ్, కేసముద్రం మండల నాయకులు సింగని ప్రభాకర్, చొప్పరి ప్రశాంత్, కొండ సురేష్, సిరికొండ భాస్కర్, నారబోయిన రమేష్, గుంటుక నాగరాజ్, మేకల నవీన్, అరిగ విజేందర్, చాగంటి శ్రీనివాస్, హరికృష్ణ, దుండి హరీష్, పిట్టల మురళి, దొంతరబోయిన నరేష్, ప్రశాంత్, మంగి రాకేష్, మనోజ్, గుండెల అనిల్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# హార్వెస్ట్ స్కూల్ 22 వ వార్షికోత్సవంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**తరంగాలు /ఖమ్మం జిల్లా బ్యూరో : ఖమ్మం** : ఖమ్మంలో పేరుందిన హార్వెస్ట్ స్కూలు 22వ వార్షికోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.తొలుత హార్వెస్ట్ స్కూల్ ప్రిన్సిపల్ రామసహాయం పార్వతి రెడ్డి,కరస్పాండెంట్ రవిమారుతి,అధ్యాపక బృందంతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. తరువాత జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పార్వతి రెడ్డి వార్షిక నివేదికను ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రోజు హార్వెస్ట్ స్కూల్ అందరి మన్ననలు పొందింది అంతే 22 సంవత్సరాల కృషి ఫలితమే,ఖమ్మంలో నా విజయంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రైవేట్ విద్యా సంస్థలు చేసిన కృషి యనలేనిధి,గతంలో నేను అధికారంలో వున్నపుడు విద్యా,వైద్య రంగాలతో పాటు అన్ని మౌలిక వసతులు కల్పించడం కోసం పని చేశాను తిరిగి ఆ శ్రీరామ చంద్రుని




దయవల్ల మళ్ళీ ఖమ్మం జిల్లాకు సేవ చేసే భాగ్యాన్ని ప్రజలు నాకు కల్పించారు.వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఖమ్మం నగరాన్ని రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను,గత అయిదు సంవత్సరాల కాలంలో జరిగిన అరాచకాలకు స్వస్తి పలికి,ఏటువంటి నిర్బంధాలు, బెదిరింపులు, కబ్జాలు,రౌడీయిజం లేకుండా ఎవరి వ్యాపారాలు వాళ్ళు,ఎవరి ఉద్యోగాలు వాళ్ళు స్వేచ్ఛగా చేసుకునే విధంగా,ప్రజా విధులకు ఏటువంటి ఆటంకం కలిగించకుండా స్వేచ్ఛాయుత వాతావరణం నెలకునేలే ఖమ్మం నగరాన్ని తయారు చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తాను,అదేవిధంగా ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన,అభివృద్ధితో కూడిన ఖమ్మం నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలి,ఖమ్మం నగరం అభివృద్ధిలో రాష్ట్రానికే తలమానికంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి,మిక్కిలినేని నరేందర్,రావూరి కరుణా సైధాబాబు,లకావాత్ సైదులు, మలీదు జగన్,మలీదు వెంకటేశ్వర్లు,నాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ నాయకులు తుపాకుల యలగొండ స్వామి,సంక్రాంతి నాగేశ్వరరావు,గుత్తా వెంకటేశ్వరరావు,సాధు రమేష్ రెడ్డి, జాన్నలగడ్డ రవికుమార్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 7న ప్రధానమంత్రి విశ్వకర్మ లోను పై అవగాహన సదస్సు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం, ఫిబ్రవరి 7,2024 బుధవారం రోజున స్థానిక ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద గల టి.టి.డి.సి. సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ "ప్రధాన మంత్రి విశ్వకర్మ"అని పిలవబడే కొత్త పథకంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదస్సు ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం సాంప్రదాయ/అసంఘటిత రంగంలో స్వహస్తాలతో లేదా పరికరాలతో ఉత్పత్తులు తయారు చేయువారు తమ తమ వృత్తులలో ఆధునిక ఉపకరణాలు నైపుణ్యంగా వినియోగించుకోవడమని ఆయన అన్నారు. వృత్తి కళాకారులు, హస్తకళాకారులు సంపన్న సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ, మరింత అభివృద్ధి చేయటం, వాటిపై అవగాహన పెంపొందేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ పథకంతో జిల్లాలో అధిక సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ అవగాహనా సదస్సులో సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొంటారని, కమ్మరులు, స్వర్ణకారులు కుమ్మరులు, వడ్రంగులు, శిల్పులు మొదలైన వృత్తులలో నిమగ్నమై వున్న సాంప్రదాయ చేతివృత్తులవారు, హస్తకళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వరంగల్ పార్లమెంటు ఎంపీ టికెట్ కోసం న్యాయవాది దరఖాస్తు



**తరంగాలు /పరకాల:** వరంగల్ పార్లమెంటు ఎంపీ టికెట్ కోసం న్యాయవాది ఒంటేరు రాజమౌళి దరఖాస్తు టిపిసిసి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీకి టికెట్ కోసం 25 వేల రూపాయలు డిడి కట్టినారు. మూడో తారీకు రెండో నెల 2024 శనివారం రోజున హైదరాబాద్ గాంధీభవన్లో సమయం మధ్యాహ్నం 3 గంటలకు ఏఐసీసీ టీపీసీసీ అధ్యక్ష కార్యదర్శులకు న్యాయవాది పరకాల ఒంటేరు రాజమౌళి వరంగల్ ఎంపీ టికెట్ ఇప్పించాలని దరఖాస్తు ఇచ్చినారు. నేను గతంలో 1978 నుండి పరకాల ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్య, మాజీ ప్రధాని పివి నరసింహారావు హనుమకొండ ఎంపీగా 1984లో పోటీ చేసినప్పటి నుండి యువజన కాంగ్రెస్ కార్యకర్తగా 1978 నుండి 1995 వరకు కాంగ్రెస్ కార్యకర్త గా పని చేసినాను 1998 సంవత్సరంలో పరకాల తాలూకా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షునిగా మరియు 1999 అసెంబ్లీ ఎన్నికలలో శాయంపేట ఎమ్మెల్యే ప్రస్తుతం మంత్రివర్యులు కొండ సురేఖ గెలుపు కోసం గ్రౌండ్ వర్క్ చేసినాను రేగొండ మండలంలో గోరుకొత్తపల్లి పీపుల్స్ వార్ నక్సలైట్ తుపాకులతో ఎన్నికల ప్రచారంలో దాడి చేశారు. అప్పుడు ప్రాణాలు ఎదురు పెట్టి దళిత న్యాయవాదిగా నిలబడి కొండ సురేఖ గెలుపు కోసం పని చేసినారు 2004 సంవత్సరం శాయంపేటలో మరియు 2008 ఎంపీ ఉప ఎన్నికలలో 2009 పరకాల లో జనరల్ సీటు కొండా సురేఖ గెలుపు కోసం 2014 సంవత్సరం కాంగ్రెస్ పార్టీ కోసం 2018 సంవత్సర కొండా సురేఖ గెలుపు కోసం 2023 సంవత్సరం వరంగల్ పరకాల కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసినాను. చేసిన సేవలను గుర్తించి నాకు రానున్న పార్లమెంటు ఎన్నికలలో వరంగల్ స్థానం నుంచి ఎంపీ టికెట్ 1994, 1995 నుండి 2024 వరకు 30 సంవత్సరాలుగా పరకాల కోర్టు న్యాయవాదిగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉమ్మడి వరంగల్ న్యాయవాదుల జేఏసీ నాయకుడిగా పరకాల న్యాయవాది జాక్ చైర్మన్ గా పని చేసినాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఢిల్లీ పార్లమెంట్ బిల్లు పెట్టాలని జంతర్మంతర్ వద్ద 2010 సంవత్సరం దీక్షా ధర్నా చేసినాను 2016లో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక హైకోర్టు కోసం ఉద్యమం చేసినాను కావున ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మరియు పిసిసి అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిష్టానం నా యొక్క దరఖాస్తులు పరిశీలించి వరం గల్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేయుటకు అవకాశం కల్పించగలరని టీపీసీసీకి వినతిపత్రం సమర్పించినారు.

# బాధితులకు ఎల్ఓసి పత్రాలు అందజేత

**తరంగాలుప్రతినిధి–స్టేషన్ ఘనపూర్**



అనా రోగ్యంతో బాధప డుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం రఘు నాధపల్లి మండలం యాపలబొడు తండా కి చెందిన ఎం. లలిత కు 1లక్షా 20 వేల రూపాయల ఎల్.ఓ.సి పత్రాన్ని.. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన కె. లింగమ్మ కు 1లక్ష ఎల్.ఓ.సి పత్రాన్ని లబ్దిదారులకు స్టేషన్ ఘనపూర్ బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ డివిజన్లు గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి–హన్మకొండ**



అన్ని రంగాల్లో డివిజన్లను అభివృద్ధి చేయడం తోపాటు ఆదర్శ డివిజన్లు గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ 57 డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణం తో పాటు డ్రైన్ నిర్మాణం కోసం 50 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలోని మొదటిసారిగా 57 వ డివిజన్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో 57 వ డివిజన్ కార్పొరేటర్ నల్ల స్వరూపా రాణి , మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు బంక సతీశ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళపల్లి వెంకటయ్య గౌడ్ భౌతిక దేహానికి మాజీ ఎమ్మెల్యే నివాళి

**తరంగాలు ప్రతినిధి–స్టేషన్ ఘనపూర్**



స్టేషన్ ఘనపూర్ నియో జకవర్గం చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటయ్య గౌడ్ అనా రోగ్య ంతో మృతి చెందాడు . విషయం తెలుసు కున్న బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజి శాసనసభ్యులు అరూరి రమేష్ వెంకటయ్య గౌడ్ భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనం తరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగ రెడ్డి,ఎంపిటిసి ఉమ – సమ్మయ్య గౌడ్,రైతు బంధు కో ఆర్డినేటర్ యాదగిరి,మాజి ఎంపిటిసి సంపత్ కుమార్,నాయకులు సుదర్శన్,దామోదర్ తదితరులు ఉన్నారు.

# అండర్ రైల్వే జోన్ పరిధి లో నేడు, రేపు నీటి సరఫరా బంద్

**ఎల్ ఎం డి కరీంనగర్ పంప్ హౌస్ వద్ద కొనసాగుతున్న నిర్వహణ మరమత్తులు**

**తరంగాలు ప్రతినిధి–వరంగల్**



లోయర్ మానేర్ డ్యామ్ (ఎల్ ఎం డి) కరీంనగర్ పంప్ హౌస్ నిర్వహణ మరమ్మతులు కొనసాగుతున్న దృష్ట్యా ఎల్ ఎం డి నుండి ధర్మసాగర్ 60 ఎం ఎల్ డి రెజర్వాయర్ కు వచ్చే రా వాటర్ సరఫరా నేడు,రేపు నిలుపుదల చేయడం జరుగుతుంది. దీని కారణంగా వరంగల్ అండర్ రైల్వే జోన్ ప్రాంతంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో (సోమ,మంగళ వారాల్లో)రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్.ఈ.ప్రవీణ్ చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా బల్దియా అండర్ రైల్వే జోన్ పరిధిలోని కరీమాబాద్, శివనగర్, రంగసాయిపేట, శంభునిపేట, తిమ్మాపూర్, సింగారం, మామునూరు, బొల్లికుంట, శాక రాశి కుంట, ఎస్.ఆర్.ఆర్. తోట, ఏకశిలా నగర్, కాశీ కుంట, ఖిలావరంగల్, ధూప కుంట, వసంతపురం, స్తంభం పల్లి, నక్కల పెల్లి, లక్ష్మీపురం, బట్టుపల్లి, కడిపికొండ, రాంపూర్, మడికొండ,దేవన్న పేట ప్రాంతాలలో రెండు రోజుల పాటు నీటి సరఫరా ఉండదని, కావున ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఈ సందర్భం గా ఎస్.ఈ. విజ్ఞప్తి చేశారు.

# లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

**వరంగల్ పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ సమీక్షా సమావేశంలో**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిది–హన్మకొండ**



హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్యాక్షురాలు బంక సరళా ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికలపై మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు సునీత రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ లు హాజరైనారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, పర్కాల, భూపాలపల్లి, స్టేషన్, ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ డివిజన్ అధ్యక్షులు జిల్లా మహిళా నాయకులు హాజరైనారు. ఈ సంధర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాయిని రెడ్డి మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు, అహర్నిశలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గాలల్లో బలాలు, బలహీనతలను అంచనా వేసుకొని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించే విధంగా నాయకులు కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ బిజెపి ఎత్తుగడలు తిప్పికొట్టి ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మహిళల భద్రత, ప్రాతినిధ్యం, సాధికారత, సమానత్వం కోసం చేస్తున్న పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ఈ కష్టాలను అధిగమించాలనే దృఢ సంకల్పం ఎన్నడూ మసకబారలేదు అని స్పష్టం చేశారు. నాయకులు గెలవాలంటే బూత్ కమిటీలు కీలకం ప్రతి మండలంలో డివిజన్ లో మండల కమిటీలు, బూత్ కమిటీలు డివిజన్ కమిటీలు వేయాలని ఒక వేల వేయకుంటె త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మనం ఎంపీ లను గెలిపించుకోవాలని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గ మండల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువ చైతన్య స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ పురస్కారాలు

**జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**తరంగాలు ప్రతినిధి–హన్మకొండ**



యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో హన్మకొండ టిఎన్జీఓ భవన్ లో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజల్వనం చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం వివిధ రంగాలలో సేవలందించి ప్రతిభ కనబర్చిన వ్యక్తులను సన్మానించి వారికి జాతీయ పురస్కారాలను అందజేశారు. ముందుగా యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ని సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పురస్కారాలు అందించడం మన సంప్రదాయాన్ని తెలియజేస్తుందని , పురస్కారాలు అందించడం ఆ రంగంలో కృషి చేసిన వారికి గుర్తింపు లభించడంతో పాటు ముందు తరాలవారికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఓ సంస్థను ఏర్పాటు చేయడం సులువే కాని దానిని సమర్ధవంతంగా నిర్వహించడం ఎంతో కష్టసాధ్యమని అలాంటిది యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ ఏర్పాటు చేసి అద్భుతంగా నిర్వహిస్తున్న యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ మరియు సభ్యులకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు యువ చైతన్య వెల్ఫేర్ సొసైటి స్వచ్ఛంధ సంస్థ, కార్యదర్శి బాణాల రాజు చారి, పాలోజు భాస్కర చార్యులు, పోలోజు రాజ్ కుమార్, వంగాల శాంతికృష్ణ ఆచార్య, పొడిశెట్టి విష్ణువర్ధన్, రంగిశెట్టి రమేశ్, సుబ్బారెడ్డి, కన్నె రాజు, సంగ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపి అభ్యర్థిగా బత్తుల కుమార్ కి అవకాశం ఇవ్వాలి

**తరంగాలు–వరంగల్ జిల్లా ప్రతినిధి**



32 వ డివిజన్ కు చెందిన ఉద్యమ కారుడు,బడుగు బలహీన వర్గాల దళిత నాయకుడు బత్తుల కుమార్ ని వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని 32 వ డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఏకతాటిగా తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కి వినతి పత్రం సమర్పించారు. 2001 నుంచి ఉద్యమంలో ఉంటూ రాష్ట్ర సాధన కొరకు తనవంతు సహాయ,సహకారాలు, ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ పలు కేసులలో జైలుకు సైతం వెళ్లి మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తో కూడా ఉద్యమ సమయంలో జైలులో ఒకే బ్యారక్ లో ఉన్నటువంటి ఉద్యమకారుడు బత్తుల కుమార్ కి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు .మాజీ శాసనసభ్యులు నరేందర్ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానానికి తెలపాలని కోరుకుంటూ 32 వ డివిజన్ కార్యకర్తలు ,ముఖ్య నాయకులు ,మహిళ నాయకులు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మా రవి, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, మాజీ కుడా డైరెక్టర్ మోడం ప్రవీణ్ ,మండా శ్యామ్,శివ మూర్తి, ఉద్యమకారుడు పరదేశి రాజేష్,కొండ రాజు, ఆడెపు బిక్షపతి, జగన్ ,మహిళా అధ్యక్షులు కేదారి పద్మ, పర్సనల్ సువర్ణ ,కళావతి , నాగమణి ,రాకన్ కవిత, డివిజన్ ఉపాధ్యక్షుడు శోభన్ బాబు, బత్తిని సతీష్ , మంద సాగర్, కొండ సూరి ఎండి దస్తగిరి, మాటేటి శ్యామ్, చిరంజీవి, రాయుడు, నీలం శివ, మహేష్, రేవంత్, నూక రమేష్, మోడీ నరసింహ తాళ్లపల్లి శివ, రవీందర్, మెంతుల రేణుక, భారత్,సమీర్, అక్రమ్, చింత వేణు, ప్రభు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలు చైతన్యం కావాలి



**మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ**

**తరంగాలు ప్రతినిధి–మానకొండూరు**

సమాజంలో మాదిగలు ఐక్యంగా ఉన్నప్పుడే అన్ని హక్కులను సాధించగలమని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు మిద్దెపాక రవీందర్ ఆధ్వర్యంలో సంఘ నాయకులు ఈనెల 7న హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగే మాదిగల ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికి మాదిగలలో ఐక్యత లేకపోవడం అనేక ఇబ్బందులు జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నిరంజన్, చిలుముల్ల రవి, కే. గంగరాజు నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జరిగిన తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

**అనాధ ఆశ్రమంలో పాలు, పండ్లు, అన్నదాన కార్యక్రమాలు**

**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**



ఖమ్మం నగరంలోని 30వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు అర్వపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లీ బాబు యాదవ్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరుణగిరి జ్యోతి నివాస్ ప్రాంగణంలోని అనాధ పిల్లలు వికలాంగులు , మూగవారు సమక్షంలో కేక్ కట్ చేసి, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రులు, ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ తండ్రికి తగ్గతనయుడుగా, యంగ్ డైనమిక్ లీడర్ గా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారి జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తుమ్మల అనే పదం ఖమ్మం జిల్లాకు ఒక బ్రాండ్ అని మల్లి బాబు యాదవ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో చల్లా శ్రీను, కీత శ్రీనివాస్, పోనేబోయిన సాయి, ధారావత్ శివకుమార్, భూక్యా నాగేంద్రబాబు,మేకల మహేష్, గుగులోతు రవి, మల్లికార్జున్ కమలా వేణు, గౌతమ్, పత్తిపాక వంశీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శ

**తరంగాలు ప్రతినిధి–ధర్మసాగర్**

ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోనెల సమ్మక్క తండ్రి ల్యాగ సాయిలు,వార్డు మెంబర్ వెంకన్న తండ్రి తాళ్ళపెల్లి లక్ష్మయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం




తెలుసుకున్న మాజీ ఉపముఖ్యమంత్రి ,ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించాలని శ్రీనివాస్ రెడ్డికి వినతి



**తరంగాలుప్రతినిధి-హైదరాబాద్**
తెలంగాణ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశాడు. ఈ సమావేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ స్థానం నుంచి తనకి ఎంపీ టికెట్ కేటాయించాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. సెంట్రల్ ఎలక్షన్ కమిటీ మెంబర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి క్యాబినెట్ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు కి మాజీ పీసీసీ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ బీసీ నాయకులు హనుమంతు రావు కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన అందరికి కృతజ్ఞతలు పార్టీ అవకాశం ఇచ్చి ఎంపి అయితే ఇంకా ఎక్కువ ప్రజాసేవ చేసే అవకాశం వస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ ల అభివృద్ధి మరియు జిల్లా సంక్షేమము కోసం కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారం తో కష్టపడతానని అన్నారు.పార్టీ మీద ముఖ్యమంత్రి మీద జిల్లా నాయకుల మీద పూర్తి నమ్మకం ఉందాన్నారు.

# అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు



**తరంగాలు-నడికూడ**
హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎసిపి కిషోర్ కుమార్, మరియు గ్రామ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి చేతుల మీదుగా శీలుడులు బహుకరణ చేయడం జరిగింది. టీములకు ఫస్ట్ ప్రైజ్ వంగపెల్లి టీం కి పాడి వాసుదేవ రెడ్డి 20000/- క్యాష్ బహుకరణ చేయడం జరిగింది. సెకండ్ ప్రైజ్ గూడూరు టీం కి దూదిపాల విజయపాల్ రెడ్డి 10000/- క్యాష్ బహుకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై శివకృష్ణ, బుర్ర దేవేందర్ గౌడ్, కట్కూరి దేవేందర్ రెడ్డి, పర్న మల్లారెడ్డి ఉపసర్పంచి పరశవేని అశోక్, వార్డ్ మెంబర్స్ గోగుల రవీందర్ రెడ్డి, గ్రామ పెద్దలు దూదిపాల రఘుత్తమ్ రెడ్డి, శనిగరం శ్రీనివాస్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ బొల్లారం అనిల్ కుమార్, శనిగరపు మహిపాల్, గంగారం శంకర్, యూత్ సభ్యులు శనిగరం చిరంజీవి, బొల్లారం రమేష్, సిద్ధంకి రాజు, కొమ్ముల మహిపాల్, శనిగరపు అంకుష్, గంగారం అనిల్, శనిగరపు వెంకటేష్, బొల్లారం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూస ప్రభాకర్ పరమర్శించిన

- **వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఆస్పరెంట్ ఆనంద్ కుమార్**



**తరంగాలు-నడికూడ**
పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రామకృష్ణాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కూస ప్రభాకర్ తండ్రి కూస రాజయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకొని ఆదివారం రోజున కూస ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసీన సెయింట్ పాల్స్ స్కూల్ అధినేత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఆస్పరెంట్ ఆనంద్ కుమార్ అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికీ మనోధైర్యం కల్పించారు. ఈ

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరమర్శించిన

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్ ఆనంద్ కుమార్




**తరంగాలు-ఆత్మకూర్**
పరకాల నియోజకవర్గం ఆత్మకూర్ మండలం నీరుకుల్లా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గీసబోయిన యాదగిరి గౌడ్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సమాచారంతో ఆదివారం రోజున మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసీన సెయింట్ పాల్స్ స్కూల్ అధినేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సి సెల్ కోఆర్డినేటర్ వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఆస్పరెంట్ ఆనంద్ కుమార్. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికీ ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి రవి, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మార్క కిరణ్ గౌడ్, మంచిక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న టీం నూతన కమిటీ ఎన్నిక



**తరంగాలు-తొర్రూర్**
మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూర్, పెద్ద పెద్ద వంగర మండలాలకు నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగినది. తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షుడు రజిని కుమార్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా కన్వీనర్ మంద దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. తొర్రూర్ మండల అధ్యక్షుడుగా మద్దెల సురేష్, పెద్ద వంగర మండల అధ్యక్షుడిగా గరిగంటి నవీన్ లను నియమించడం జరిగినది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల సమస్యలపై పోరాడుతూ తీన్మార్ మల్లన్న టీం పేరును స్వార్థానికి ఉపయోగించుకోమని, సమస్యలపై పోరాడుతామని తెలిపారు.నాపై నమ్మకంతో మాకు ఈ బాధ్యతలు ఇచ్చిన తీన్మార్ మల్లన్నకు, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర అధ్యక్షులు రజనీ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా కోకన్వీనర్ బ్రహ్మాచారి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ యాకన్న, భాస్కర్,విజయ్ కుమార్, యాకన్న తదితరులు టీం సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడలతో మంచి ఆరోగ్యం

- **వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు**



**తరంగాలు ప్రతినిధి-హనుమకొండ**
క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు పాటు మంచి ఆరోగ్యం సిద్ధిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ కోమటిపల్లి రైల్వే గేట్ నిపూర్ నగర్ ప్రవీణ్ రాజ్ మెమోరియల్ గ్రౌండ్ లో వరంగల్ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ప్రారంబించారు. ముందుగా టాస్ వేసి మొదటి మ్యాచ్ ను ప్రారంబించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకోని, బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత పక్కదారి పట్టకుండా క్రీడలు తోడ్పడతాయని, చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహ పడకూడదని, గెలిచామని గర్వపడవద్దు.ఓటమి విజయానికి నాంది అని పేర్కొన్నారు.యువత ముఖ్యంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్, వరంగల్ క్రికెట్ మిత్రమండలి, క్రీడాకారులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పురస్కారం అందుకున్న పొగాకు రాజేశ్వర్




**తరంగాలు-వరంగల్ జిల్లా ప్రతినిధి**
యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ , విశ్వకర్మ సేవా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్, స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వివిధ సేవా రంగాల్లో కృషి చేసిన ఉత్తములకు జాతీయ పురస్కారాలను అందజేశారు. గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ కు చెందిన ప్రముఖ సామాజిక వేత్త, సాంఘిక సంఘ సంస్కర్త, రంగస్థల నటులు పొగాకు రాజేశ్వర్ కు ఆదివారం వరంగల్ టీ ఎన్ జీ ఓ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మాట్లాడుతూ పొగాకు రాజేశ్వర్ లాంటి అరుదైన వ్యక్తులకు ఇలాంటి పారస్కారాలు అందజేయడం గొప్ప విషయం అన్నారు. సాంఘిక, రంగస్థల రంగాల్లో రాణిస్తూ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తూ అందరి మన్ననలు కళా రంగంలో యాభై కి పైగా సంవత్సరాలుగా నటుడిగా రాణిస్తూ అనేక అవార్డులు పొంది, సహచర కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. నిత్య విద్యార్థిగా సాధన చేస్తూ ప్రతీ రంగంలో రానించవచ్చని నిరూపించిన పొగాకు రాజేశ్వర్ కు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ పురస్కార గ్రహీత రాజేశ్వర్ మాట్లాడుతూ యువచైతన్య వెల్ఫేర్ సొసైటీ వారు నాలాంటి వారిని గుర్తించి వారిని సన్మానించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి పురస్కారాలు అందజేయడం వల్ల సమాజంలో గల నాలాంటి వారికి ఉత్తేజం కలుగుతుందని అన్నారు. పొగాకు రాజేశ్వర్ కు జాతీయ స్థాయిలో పురస్కారం లభించడం పట్ల ఆరేపల్లి గ్రామస్థులు, కళాభారతి సాంస్కృతిక సంస్థ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# ఎవరైనా లిఫ్ట్ ఇస్తానంటే వారి వాహనాలు ఎక్కవొద్దు

## పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి




**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**
ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీకు లిఫ్ట్ ఇస్తా రండి అని అన్నప్పుడు దయచేసి ఎవరు ఆ వాహనాలు ఎక్కువద్దని, మీ పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, లేనియెడల కిడ్నాప్లు జరిగే అవకాశం ఉందని వైరా సబ్ ఇన్స్పెక్టర్ మేడి ప్రసాద్ అన్నారు.
తేదీ 02.02.24 మధ్యాహ్నం సమయంలో కొందరు వ్యక్తులు టాటా సుమో గోల్డ్ 07 టి వై. ..) గల వాహనంలో వచ్చి వైరా బస్టాండ్ దగ్గర జూలూరుపాడు మండలానికి చెందిన వృద్ధ దంపతులను వారు కొత్తగూడెం వైపు వెళు న్నామని చెప్పి వారిని తమ వాహనంలో ఎక్కించుకొని, తల్లాడ దాటిన తర్వాత వృద్ధ దంపతుల నుండి బలవంతంగా బంగారం మరియు డబ్బులు లాక్కొని వారిని బెదిరించి వాహనంలో నుండి దింపి పారిపోయారు. తర్వాత ఆ దంపతులు తల్లాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆ వాహనంలో వచ్చిన వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. ఈ క్రమంలో నిందితులకు సంబంధించిన మరియు వారి వాహనానికి సంబంధించిన సీసీ ఫుటేజీలు లభించినాయి. ఫోటోలో వ్యక్తులను గాని, టాటా సుమో గోల్డ్ తెలుపు రంగు వాహనానికి సంబంధించిన వివరాలు తెలిసినవారు లేదా కనిపిస్తే వెంటనే డయిల్ 100 కాల్ చేసి పోలీస్ వారికీ సమాచారం అందించి దొంగలను పట్టుకునేందుకు సహకరిస్తారని ఖమ్మం జిల్లా పోలీస్ వారి విజ్ఞప్తి.డయిల్ 100 తో పాటు ఈ క్రింది నంబర్ల కు కూడా సంప్రదించాలని వైరా సబ్ ఇన్స్పెక్టర్ మేడే ప్రసాద్ అన్నారు .



వైరా ఏసిపి :8712659146
సిఐ వైరా :8712659147
ఎస్ ఐ, వైరా పి యేస్ 8712659148

# రారండోయ్ వేడుక చూద్దాం!

- **పొంగులేటి ఇంట మరో వివాహ వేడుక**
- **ఈనెల 18న ప్రసాద్ రెడ్డి తనయుని రిసెప్షన్ మహోత్సవం**
- **కల్లూరు నారాయణపురంలో భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు ముమ్మరం**



**తరంగాలు-ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట మరో వివాహ వేడుకకు ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహం ఈనెల 14న దుబాయ్‌లో జరగనుంది. వివాహాన ంతరం రిసెప్షన్ వేడుకను ఈనెల 18న ఖమ్మం జిల్లా కల్లూరు నారాయణపురంలో నిర్వహించేందుకు భారీ సెట్టింగ్ తో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, ఎస్ఆర్ హెరీమ్స్ అధినేత శ్రీనివాస రెడ్డి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పొంగులేటి అభిమానులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో ప్రజానీకం తరలొచ్చే అవకాశం ఉన్నందుకు ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. లక్షలాదిగా తరలివచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించాలని పొంగులేటి ప్రసాద్ రెడ్డి కోరుతున్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# గ్రామస్తుల సహకారంతోనే ఇల్లంద గ్రామాభివృద్ధి

- పదవికే విరమణ సేవకు విరామం లేదు....
- నన్ను గెలిపించి ఆదరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు...
- సర్పంచ్ సుంకరి సాంబయ్య...



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** గ్రామస్తుల సహకారంతోనే ఇల్లంద గ్రామాభివృద్ధి జరిగిందని, పదవికి విరమణ కానీ ప్రజాసేవకు విరామం లేదని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు,ఇల్లంద గ్రామ సర్పంచ్ సుంకరి సాంబయ్య అన్నారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కార్యదర్శి రామారావు ఆధ్వర్యంలో సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం చేశారు.పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ ,వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులను ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్,గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి కార్యదర్శి రామారావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం తరంగాలు జాతీయ దిన పత్రిక చైర్మన్ గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో రూపొందించిన తరంగాలు క్యాలండర్ ను అవిష్కరించారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పదవి వీడ్కోలు శుభాకాంక్షలు తెలుపారు.మీరు ఇంకా మంచి పదవులు పొందాలని ఆకాంక్షించారు. మీరు ఏ స్థానంలో ఉన్న గ్రామ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు ఉండాలన్నారు.

అనంతరం సర్పంచ్ సుంకరి సాంబయ్య మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆదరించి గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలందరి ఆశీర్వాదంతో... మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సహకారంతో కోట్ల రూపాయల నిధులతో గ్రామంలో సిసి రోడ్లు, రైతు వేదిక, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, గ్రామంలోని వివిధ కోడలలో హైమాక్స్ లైట్ల తో పాటు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని తెలిపారు.ఎంత చేసినా కొన్ని పనులు చేయాల్సి ఉందన్నారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని అన్నారు. ఈ ఇదెండ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఒకసారి ఎంపీటీసీగా... మరొకసారి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజల రుణం తీర్చుకోలేనిది అన్నారు. పదవులు ముఖ్యం కాదు అని పదవి ఉన్నా లేకపోయినా ఇల్లంద గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధిలో ముందుంటామని తెలిపారు.

**ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పాలకవర్గం విరే**

సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఉపసర్పంచ్ మడ్డి రాజ్ కుమార్, వార్డు సభ్యులు జొగుల రాధ కుమారస్వామి, తాండ్ర ప్రభాకర్, మల్లెపాక శాంతమ్మ, పెద్దగొని కవిరాజు, గడ్డం నాగరాజు, కస్తూరి అరుణ్,కావటి అనూష రాజ్ కుమార్, మూరారికార్ విజయ భాస్కర్, సంగినేని రమాదేవి విజయ్, నాంపెల్లి మమత వెంకన్న, శ్రిపాధి యామిని సరస్వతి నాగరాజు, పిట్టల రాజు, యం డి సాహెబ్ హుస్సేన్, కోఅప్షన్ సభ్యులు సట్ల సమ్మయ్య. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గొడిశాల శ్రీనివాస్, పిట్టల జ్యోతి రమేష్, నువ్వు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

